# NATIONAL FEDERATION OF TELECOM EMPLOYEES – BSNL

Regd. No.4906 Andhra Pradesh Circle

"Telecom House" 3-4-1013/9, Barkatpura, Hyderabad-500 027.

Telephone No: 27562177, Cell No: 94414 41377, www.nfteap.org

## సర్కిల్ కార్యవర్గ సమావేశాలు – తీర్మానాలు

ప్రియమైన కామ్రేడ్స్,

NFTE-BSNL A.P. Circle కార్యవర్గ సమావేశాలు, నల్గొండ జిల్లా, నాగార్జున సాగర్, విజయపురి నార్త్ నందు సెప్టెంబరు 10-11 తేదీల నందు, కా॥ కె. సోమసుందర రావు, యస్.టి.యస్(ఓ) అధ్యక్షతన జరిగినవి. ఆ సమావేశాలలో విస్తృత చర్చలు జరిగిన పిమ్మట ఈ క్రింది తీర్మానాలను కార్యవర్గము ఏకగ్రీవంగా ఆమోదించినది.

1) గుర్తింపులేని యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారంలో అన్ని స్థాయిలలో యాజమాన్య పక్షపాత వైఖరి మరియు వివక్షతకు వ్యతిరేకంగాను, మరియు **ఏలూరు – శ్రీకాకుళం – విజయనగరం – విశాఖపట్నం – వరంగల్ – మహబూబ్‌నగర్ జిల్లా** జనరల్ మేనేజర్లు పక్షపాత మొండి వైఖరిని నిరసిస్తూ, సర్కిల్ యూనియన్ ఇచ్చిన ఆంధోళనా కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో జయప్రదం చేయాలని తీర్మానించటమైనది.

**సెప్టెంబరు 15 వ తేదీన** జిల్లా కేంద్రాలలో, భోజనవిరామ సమయములో **నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేయాలి** మరియు జిల్లాలలోని సభ్యుల సమస్యలను, జనరల్ మేనేజరు వివక్షతను వివరిస్తూ, ఆయా జనరల్ మేనేజర్లకు **మెమోరాండం** సమర్పించాలి.

2. BSNL మేనేజుమెంటు ఏకపక్షంగా, ఉద్యోగుల సౌకర్యాలు అయిన, L.T.C. లీవు ఎన్‌క్యాష్‌మెంటు మెడికల్ అవుట్‌డోర్ ట్రీట్‌మెంట్ చెల్లింపులను నిలుపుదల చేయటాన్ని మరియు 2000 కోట్ల రూపాయలు యు.యస్.ఒ. ఫండును సంస్థకు ఇవ్వకుండా ఆపివేయటాన్ని నిరసిస్తూ కేంద్ర యూనియన్ మరియు వర్కర్స్ అలయెన్స్ ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబరు 12 వ తేదీకి బదులుగా 13.09.2011 న అన్ని జిల్లా కేంద్రాలలో నిరాహారదీక్షలు లేదా ధర్నాలు చేయటానికి కార్యవర్గం తీర్మానించినది. ఆ కార్యక్రమాన్ని ముందుగా, జిల్లా జనరల్ మేనేజర్లకు వ్రాతపూర్వకంగా తెలియచేయాలి.

3. పెండింగ్‌లో ఉన్న అనగా యూనియన్ నింబంధనావళి ప్రకారంగా గడువు తీరిన బ్రాంచి మరియు జిల్లా **వార్షిక సమావేశాలు డిసెంబరు 2011 లోగా** పూర్తి చేయాలని సమావేశం తీర్మానించినది. జనవరి 2012 నుండి ఏరియాల వారీగా బ్రాంచి కార్యదర్శుల సమావేశాలు నిర్వహించాలని కూడా తీర్మానించబడినది. అందులకు జిల్లా కార్యదర్శులు తగిన చర్యలను తీసుకోవాలని కోరడమైనది.

4. బంధుప్రీతి – అవినీతిని ప్రోత్సహిస్తూ సమస్యల పరిష్కారంలో నిరంకుశంగాను, ఏకపక్షంగాను వ్యవహరిస్తూ సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ నిబంధనలకు ట్రాన్స్‌ఫర్ పాలసీకి విరుద్ధంగా 9 సం॥లుగా, ఒకే స్టేషన్‌లో పనిచేస్తున్న ఏలూరు యస్.యస్.ఎ. జనరల్ మేనేజరును వెంటనే బదిలీచేయటానికి చర్యలు తీసుకోవాలని – CHQ - CMD - CGM - CVC లను కోరాలని కార్యవర్గం తీర్మానించినది.

అదేవిధంగా CDA రూల్సు లోని – R-36 చార్జిషీటు తీసుకొని, ఇంకా అనేక అవకతవకలకు పాలుపడుతూ గుర్తింపు యూనియన్ నాయకులకు తొత్తుగా మారి, అక్రమ బదిలీలతో నిరంకుశ, దుష్టపాలన చేస్తున్న వరంగల్ జనరల్ మేనేజరును CVC నిబంధనల ప్రకారంగా బదిలీ చేయాలని – CHQ - CMD - CGM - CVC లను కోరాలని తీర్మానించడమైనది. అవసరమైనయెడల, ఆ ఇద్దరు జనరల్ మేనేజర్ల బదిలీల విషయంపై ఆంధోళనా కార్యక్రమాన్ని రూపొందించటానికి సర్కిల్ కార్యవర్గానికి అధికారమిస్తూ తీర్మానించడమైనది.

Contd...2

**5.** సెప్టెంబరు 17 వ తేదీన, జిల్లా కార్యదర్శులందరు **"ఏలూరు – శ్రీకాకుళం – విజయనగరం – విశాఖపట్నం – వరంగల్ – మహబూబ్‌నగర్ జిల్లా** లోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ "టెలిగ్రామ్" కార్యక్రమాన్ని చేపట్టాలని తీర్మానించడమైనది.

## TELEGRAM MESSAGE

To, The CMD - CGM Hyd - CHQ.

AP Circle NFTE Union on Hunger Strike from 17-09-2011 for Settlement of pending issues and discrimination role of General Managers **ELURU - SRIKAKULAM - VIZIANAGARAM - VISAKHAPATNAM - WARANGAL - MAHABOOBNAGAR. Pray Invervention - Avoid Un-rest.**

**District Secretary**

**6.** కా॥ జి. కృష్ణారెడ్డి, నల్గొండజిల్లా NFTE సభ్యునిగా కొనసాగుతూ జిల్లా కార్యదర్శిగాను, సర్కిల్ యూనియన్ ఆఫీసు బేరర్‌గాను బాధ్యతలను నిర్వహిస్తున్న కామ్రేడ్ పేరును, కొహిలి తను ఏర్పాటు చేసుకున్న యూనియన్ నందు ఆఫీసు బేరర్స్ లిస్టు నందు చూపటాన్ని కార్యవర్గం తీవ్రంగా ఖండించింది. దీనిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్రయూనియన్‌ను కోరాలని నిర్ణయించటమైనది.

**7.** సర్కిల్ యూనియన్ కార్యవర్గ పదవులకు రాజీనామాలు ఇచ్చిన సభ్యులను యూనియన్ ఆర్గనైజేషన్‌ను దృష్టిలో వుంచుకొని తమ రాజీనామాలను వెనక్కి తీసుకొని సమిష్టి కృషితో యూనియన్ ఆర్గనైజేషన్‌ను బలోపేతం చేయటానికి సహకరించాల్సిందిగా కోరుతూ, సర్కిల్ కార్యవర్గం తీర్మానించింది. ఈ తీర్మానాన్ని సర్కిల్ కార్యదర్శి ద్వారా వారికి తెలియపర్చాలని నిర్ణయించడమైనది.

**8.** హైదరాబాదు – సరూర్‌నగర్ ఎక్స్ఛేంజ్‌లో దీర్ఘకాలంగా పనిచేస్తున్న అధికారులు అయిని శ్రీ కె. జయరామ్, ఏ.జి.యమ్. మరియు శ్రీ సాయిబాబా, ఏ.జి.యమ్., మన యూనియన్‌యెడల దుర్బుద్ధితో ఆర్గనైజేషన్‌ను విచ్ఛిన్నం చేయాలనే తలంపుతో మన బ్రాంచి కార్యదర్శి మరియు ACS అయిన కామ్రేడ్ యస్. నారాయణమూర్తిని వేధింపులకు గురిచేస్తున్న చర్యలను సమావేశం తీవ్రంగా ఖండించింది. ఆ అధికారులను వెంటనే అక్కడ నుండి బదిలీ చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్కిల్ యూనియన్ ద్వారా CGM / GM (South) లకు లేఖలు వ్రాయాలని తీర్మానించడమైనది.

ఈ తీర్మానాలను కామ్రేడ్ కె. వెంకటేశ్వరరావు, డి.యస్. ఏలూరు ప్రతిపాదించగా కామ్రేడ్ యస్. నాగరాజు చౌదరి, డి.యస్. తిరుపతి బలపర్చడమైనది.

హైదరాబాదు
**తేది: 12-09-2011**

ఇట్లు,

(కె. అంజయ్య)
సర్కిల్ కార్యదర్శి
(కార్యవర్గం తరపున)